మన రాష్ట్రం మన పత్రిక
# నమస్తే తెలంగాణ
NAMASTE TELANGANA

మంగళవారం TUESDAY 4.2.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 240 ‖ వెల (Price) రూ.6.50 | రథ సప్తమి

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

మంగళవారం, సూర్యోదయం: 6-47, సూర్యాస్తమయం: 6-13. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు మాఘ మాసం శుక్ల పక్షం తిథి: సప్తమి రాత్రి 2-31 వరకు. నక్షత్రం: అశ్విని రాత్రి 9-49 వరకు. వర్జ్యం: సాయంత్రం 6-03 నుంచి రాత్రి 7-34 వరకు. రాహుకాలం: రాత్రి 3-21 నుంచి తెల్లవారుజామున 4-46 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 9-04 నుంచి ఉదయం 9-50 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-14 నుంచి రాత్రి 12-04 వరకు. అమృతకాలం: పగలు 3-03 నుంచి సాయంత్రం 4-33 వరకు.

## రూపీ మహా పతనం



తొలిసారి 87 మార్కు దిగువకు పడిపోయిన విలువ

మరో 49 పైసలు దిగజారి 87.11 వద్దకు

> 8

## పనామా కెనాల్‌ను స్వాధీనం చేసుకుంటం!



త్వరలో శక్తివంతమైన చర్య

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడి

చైనాతో బీఆర్ఐ ఒప్పందం పునరుద్ధరించుకోం: పనామా

> 7

## వివిధ సర్వేల (కులగణన) వివరాలు..

| | మొత్తం కుటుంబాలు | పురుషులు | స్త్రీలు | మొత్తం జనాభా |
|---|---|---|---|---|
| 2011 జనాభా లెక్కలు | 83,03,612 | 1,76,11,633 | 1,73,92,041 | 3,50,03,674 |
| 2014 ఎస్‌కేఎస్ లెక్కలు | 1,03,95,629 | 1,84,11,741 | 1,84,05,885 | 3,68,76,544 |
| 2024 ఇంటింటి సర్వే | 1,15,79,457 | 1,79,21,183 | 1,75,42,597 | 3,70,77,544 |


*నోట్: ఇంటింటి సర్వేలో పాల్గొన్న జనాభా 3,54,77,554 కాగా, సర్వేకు దూరంగా ఉన్నవారు 16 లక్షల మంది*

# బడుగులపై పిడుగు

## కులగణనలో గందరగోళం

అవకాశాల్లో, అధికారంలో న్యాయమైన వాటా కోసం కొట్లాడుతున్న బీసీ సోదరుల ఆశలపై కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లు చల్లింది. ఇంటింటి సర్వే పేరుతో చేపట్టిన కులగణన ఫలితాలు బడుగు జీవుల భవితకు మొదటికే మోసం తెచ్చేలా ఉన్నాయి. జనాభాలో 60 శాతానికి పైబడి ఉన్నామని, కాంగ్రెస్ హామీ ఇచ్చినట్టుగా కనీసం 42 శాతం కోటా అయినా తమకు ఇవ్వాలని ఒకవైపు బడుగుజీవులు ఆక్రోశిస్తుంటే.. అసలు మీరు 46.25 శాతానికి మించి లేరని కాంగ్రెస్ సర్కారు లెక్కతేల్చింది. 2011 జనాభా లెక్కలతో, 2014లో సమగ్ర కుటుంబసర్వేతో పోల్చిచూసినా, తాజా గణాంకాలు పొంతన లేకుండా ఉన్నాయి.

చిత్రమేమిటంటే.. రాష్ట్ర జనాభా వృద్ధిరేటుపై ఆధికారిక అంచనాను కూడా తోసిరాజంటూ తెలంగాణ జనాభానే తగ్గించి చూపేలా ఈ సర్వే ఫలితాలు ఉండటం విస్తుగొల్పుతున్నది. జనాభా ప్రాతిపదికన అసెంబ్లీ, పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజనకు కేంద్రంలోని మోదీ సర్కారు కసరత్తు చేస్తుండగా.. మనకు మనమే జనాభాను తగ్గించి చూపడం మన వేలితో మన కన్నును పొడుచుకోవడంకంటే అధ్వానమని నిపుణులు చెప్తున్నారు. కేంద్ర పథకాలు, నిధులు జనసంఖ్య ఆధారంగానే వస్తున్న నేపథ్యంలో జనాభాను తగ్గించి చూపడం ఎవరి ప్రయోజనాల కోసమో అర్థం కావడం లేదు. అనేక లక్షల కుటుంబాల నుంచి వివరాలు తీసుకోలేదని సాక్షాత్తు మంత్రులే చెప్తుంటే.. ఈ సర్వేకు సార్థకత ఎంత? ఆ నివేదిక సమగ్రత ఎంత? దాని తీసుకున్న నిర్ణయాల విలువెంత? ఇదీ ఇప్పుడు ఆసక్తి రేపుతున్న అంశం.




### 01

| 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్ర జనాభా | 2014 సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం జనాభా | తాజా కులగణన ప్రకారం చెప్పున్న జనాభా లెక్క |
|---|---|---|
| 3.50 కోట్లు | 3.68 కోట్లు | 3.70 కోట్లు |

అంటే పదేండ్లలో పెరిగిన రాష్ట్ర జనాభా కేవలం 2 లక్షలేనా?

### 02

- మన రాష్ట్రానికి సంబంధించిన వార్షిక జనాభా వృద్ధిరేటు - 1.35 శాతం
- అంటే పదేండ్లలో జనాభా వృద్ధిరేటు (ఉజ్జాయింపుగా) - 13.58 శాతం
- 2014 సమగ్రసర్వే లెక్కన పదేండ్లలో పెరగాల్సిన జనాభా దాదాపు - 50 లక్షలు
- అంటే ప్రస్తుతం కనీసంగా ఉండాల్సిన రాష్ట్ర జనాభా - 4.18 కోట్లు
- తాజా కులగణన ప్రకారం ప్రభుత్వం చెప్పున్న లెక్క - 3.70 కోట్లు

**అంటే జనాభావృద్ధి పడిపోయిందా? లేక సర్కారు లెక్క తప్పిందా?**

### 03

2011లో జరిగిన జాతీయ జనాభా లెక్కల ప్రకారమే తీసుకుంటే..

మన రాష్ట్రానికి సంబంధించిన వార్షిక జనాభా వృద్ధిరేటు 1.35%

13 ఏండ్లలో వృద్ధిరేటు సుమారుగా 19.5%

ఈ లెక్కన 13 ఏండ్లలో కనీసంగా పెరగాల్సిన జనాభా 70 లక్షలు

కానీ ప్రస్తుత కులగణన లెక్కలతో పోల్చి చూస్తే 13 ఏండ్లలో పెరిగిన జనాభా 19 లక్షలే

అంటే 13 ఏండ్లలో మొత్తం జనాభా వృద్ధి 5.5 శాతమేనా?

**మరి మిగిలిన 51 లక్షల మంది ఎక్కడికి పోయిండ్రు?**

### 04

2015 నుంచి 2023 డిసెంబర్ నాటికి కల్యాణలక్ష్మి చెక్కులు అందుకున్న బీపీఎల్ జంటలు 13.15 లక్షలు

కాంగ్రెస్ పాలనలో ఇచ్చినవీ కలిపితే 14 లక్షలు

సగటున జంటకు ఒక బిడ్డ పుట్టినా పెరిగే జనాభా 14 లక్షలు

2017 జూన్ నుంచి 2023 జూన్ మధ్య ఆరేండ్లలో ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాలకు అందించిన కేసీఆర్ కిట్లు 14 లక్షలు

**మరి పదేండ్లలో పెరిగిన జనాభా 2 లక్షలే ఎట్లయితది?**

### 05

96.9% ప్రభుత్వం, మంత్రులు చెప్పున్న దాని ప్రకారం కులగణన చేసిన కుటుంబాలు

3.1% సర్వే చేయని కుటుంబాలు

అంటే సర్కారు వద్ద వివరాల్లేని జనం 16 లక్షలు

**అలాంటప్పుడు ఆ సర్వే ఎట్ల ప్రామాణికం?**

### 06

- 2014 సమగ్రకుటుంబ సర్వే ప్రకారం రాష్ట్ర ఎస్సీ జనాభా - 64.44 లక్షలు
- అంటే మొత్తం జనాభాలో వారిది - 18 శాతం
- తాజా సర్వే ప్రకారం రాష్ట్ర ఎస్సీ జనాభా - 61.84 లక్షలు
- ప్రభుత్వం చెప్పున్నట్లు జనాభాలో శాతం - 17.43 శాతం

**మరి, పదేండ్లలో ఎస్సీ జనసంఖ్య వృద్ధికి బదులు 2.6 లక్షలమంది ఎలా తగ్గారు?**

### 07

ఎన్నికల సంఘం లెక్కల ప్రకారం 2024నాటికి రాష్ట్రంలో 18 ఏండ్ల పైబడిన ఓటర్ల సంఖ్య 3.28 కోట్లు

తాజా కులగణన గణాంకాల ప్రకారం మొత్తం జనాభా 3.70 కోట్లు

**అంటే, రాష్ట్రంలో 18 ఏండ్లలోపు వారి సంఖ్య కేవలం 42 లక్షలేనా?**

### 08

కులగణనకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఓసీల వివరాలు మాత్రమే బయటపెట్టింది.

మరి కులాలవారీ గణాంకాలు బయటపెట్టకపోతే కులగణనకు అర్థమేంది?

## పదేండ్లలో పెరిగిన తెలంగాణ జనాభా 2 లక్షలేనట!

## పెరిగిన బీసీలు 11.4 లక్షలేనట! ఎస్సీలు తగ్గిపోయారట!

## లెక్క తప్పిన సర్కారు.. నివ్వెరపరుస్తున్న కులగణన నివేదిక

- 2014 సమగ్ర సర్వేలో 3.68 కోట్లుగా రాష్ట్ర జనాభా
- కాంగ్రెస్ సర్కార్ తాజా సర్వేలో గుర్తించింది 3.7 కోట్లే
- వార్షిక వృద్ధిరేటుతో పోల్చితే ఉండాల్సింది 4.18 కోట్లు
- అందుకు పూర్తి భిన్నంగా ఇంటింటి సర్వే గణాంకాలు
- దశాబ్ద కాలంలో పెరిగిన బీసీ జనాభా 11.44 లక్షలే!
- సామాజికవేత్తల విస్మయం.. బీసీ సంఘాల ఆగ్రహం
- ఎస్సీ జనాభా 2.6 లక్షలు తగ్గిందనడంపైనా విమర్శలు
- కులగణన నివేదికపై వెల్లువెత్తుతున్న అభ్యంతరాలు

మ్యాకం రవికుమార్

హైదరాబాద్, ఫిబ్రవరి3 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ సర్కారు వెల్లడించిన కులగణన సర్వే తీరు 'నవ్విపోదురు గాక నాకేటి..' అన్న చందంగా ఉన్నది. సర్వే లెక్కలు చూస్తుంటే తెలంగాణలో అసలు ఎవరూ పిల్లలను కనడమే లేనట్టు.. జనాభా వృద్ధి పెద్దగా లేనే లేదన్నట్టు తేల్చేశాయి. దశాబ్దంలో జనాభా వృద్ధి రేటు మొత్తంగా 0.54 శాతమేనని, ఈ పదేండ్లలో పెరిగిన రాష్ట్ర జనాభా కేవలం 2 లక్షల మందేనని ప్రభుత్వం నిర్వహించిన ఇంటింటి సర్వే నివేదికలో వెల్లడించడంపై సర్వత్రా విస్మయం వ్యక్తమవుతున్నది. జనాభా వార్షిక వృద్ధి రేటును పరిగణనలోకి తీసుకుంటే రాష్ట్ర జనాభా 4.18 కోట్లుగా ఉంటుందని అంచనాలు వేస్తుండగా, తాజా సర్వే గణాంకాలు అందుకు పూర్తి భిన్నంగా > 2వ పేజీలో

### కులగణన అంతా కాకిలెక్కలే

- పదేండ్లలో జనాభా పెరుగతది కానీ తగ్గుతదా?: కవిత
- సర్వేలో కులాలవారీగా వివరాలేవి?: శ్రీనివాస్‌గౌడ్
- కాంగ్రెస్ డీఎన్‌ఏలోనే బీసీ వ్యతిరేకత: చిరంజీవులు > 3
- కావాలనే బీసీ సంఖ్యను తగ్గించి చూపారు: కృష్ణయ్య
- రిజర్వేషన్లు ఇవ్వాలన్న చిత్తశుద్ధి కాంగ్రెస్‌కు లేదు: జాజుల
- బీసీల అణచివేతకు కొందరు పెద్దల కుట్ర: వకుళాభరణం

### 'ఎస్సీ' పై వెనక్కితగ్గిన సర్కార్

వర్గీకరణ నివేదిక బయటపెట్టని క్యాబినెట్ సబ్‌కమిటీ

సర్వే డాటా వెల్లడిపై మంత్రుల మీద సీఎం గుస్సా > 4

### బహుజనులూ.. బహుపరాక్!

బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి!

ఆ నెపం చూపి 'స్థానిక' ఎన్నికల జాప్యానికి ఎత్తుగడ? > 2

### 'ఆన్సర్ కీ చాలెంజ్'కు ఫీజు 500

జేఈఈ, నీట్ కన్నా మూడు వందలు అధికం

ఎప్‌సెట్, ఐసెట్ సహా అన్నింటికీ వర్తింపు > 9

10 ప్రశ్నలకు ఐదు వేలు సమర్పించుకోవాల్సిందే

తొలిసారిగా అమలుకు ఉన్నత విద్యామండలి నిర్ణయం

### వాయిదాలేనా? ఉద్యోగాలు భర్తీ చేయరా? > 10

డీఎస్సీ-2008 అభ్యర్థులను ఇంకెన్నాళ్లు క్షోభ పెడ్తరు?

కుంటిసాకులతో నియామకాలను వాయిదా వేసేందుకు వీల్లేదు: హైకోర్టు

# మాఫీ కాక.. అప్పు తీరక



రైతు లింగన్న కుటుంబసభ్యులు

- అధికారులను కలిసినా ఫలితం లేక మనస్తాపం
- చివరికి చేనులోనే పురుగుల మందు తాగిన రైతు
- దవాఖానలో ప్రాణాలు వదిలిన పిట్టల లింగన్న
- పెద్ద దిక్కును కోల్పోయి రోడ్డున పడ్డ కుటుంబం
- పూట గడవక ఇబ్బందులు పడుతున్న భార్యాపిల్లలు

వ్యవసాయం కోసం చేసిన అప్పులు ఆ ఇంట తీరని శోకాన్ని మిగిల్చాయి. రుణమాఫీ కాక అప్పులతో పాటు మిత్తీలు పెరిగిపోయి మనస్తాపంతో ఆ రైతు పురుగుల మందుతాగి ప్రాణాలు వదలడంతో అతడి భార్యాపిల్లలు రోడ్డున పడ్డారు. ఆదుకోవాల్సిన పాలకులు, అధికారులు కన్నెత్తి చూడకపోవడంతో బాధిత కుటుంబసభ్యులు పూట గడవక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

జగిత్యాల, ఫిబ్రవరి 3 (నమస్తే తెలంగాణ) : నిర్మల్ జిల్లా ఎల్లపెల్లి గ్రామానికి చెందిన పిట్టల లింగన్న (42) పదిహేనేండ్ల క్రితం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం గ్రామానికి చెందిన తోకల నర్సయ్య కూతురు లక్ష్మిని పెళ్లి చేసుకున్నాడు. నర్సయ్యకు కొడుకులు లేకపోవడంతో ఇల్లరికం తెచ్చుకున్నాడు. లింగన్న పదిహేనేండ్లుగా ఇబ్రహీంపట్నంలోనే ఉంటూ వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. లింగన్నకు కొడుకు, కూతురు ఉన్నారు. లింగన్న కొన్నేండ్ల క్రితం 34 గుంటల వ్యవసాయ భూమిని కొని సేద్యం చేస్తున్నాడు. అతడి భార్య లక్ష్మి పేరుపై రెండెకరాల భూమి ఉన్నది. ఆ రెండెకరాల భూమితోపాటు తన పేరుపై ఉన్న 34 గుంటల భూమి మొత్తంగా దాదాపు మూడెకరాల > 5వ పేజీలో

### నేడు జగిత్యాలకు రైతు కమిటీ

ఇబ్రహీంపట్నంలో లింగన్న కుటుంబానికి పరామర్శ

రైతులతో సమావేశం కానున్న నిరంజన్‌రెడ్డి బృందం > 5

### 1995లో పాడుబడ్డట్టుగా హైదరాబాద్

- ఇప్పుడు ఢిల్లీ పరిస్థితి అలాగే ఉన్నది
- డబుల్ ఇంజిన్ సర్కారు ఉండుంటే.. న్యూయార్క్, వాషింగ్టన్‌లా మారేది
- ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు
- హైదరాబాద్ ఘన చరితకు అవమానం
- మండిపడుతున్న తెలంగాణవాదులు

హైదరాబాద్, ఫిబ్రవరి 3 (నమస్తేతెలంగాణ): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలంగాణపై మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేశారు. దేశ రాజధానిలో హైదరాబాద్ నగరాన్ని అవమానించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నిల ప్రచారంలో పాల్గొన్న బాబు.. హైదరాబాద్ స్థాయిని దిగజార్చారు. 1995 నాటికి హైదరాబాద్ పాడుబడినట్టు ఉండేదని చెప్పారు. ఢిల్లీలో తెలుగు ప్రజలు అధికంగా ఉండే షహదరా ప్రాంతంలో బీజేపీ తరఫున ఆయన ఎన్నికల ప్రచారం > 10వ పేజీలో

### ఫిరాయింపు ఎమ్మెల్యేలకు సుప్రీం నోటీసులు

ఏడుగురిపై అనర్హత వేటు వేయాలని కేటీఆర్ పిటిషన్



హైదరాబాద్, ఫిబ్రవరి 3 (నమస్తే తెలంగాణ): బీఆర్‌ఎస్ నుంచి గెలిచి పార్టీ మారిన ఏడుగురు ఎమ్మెల్యేలకు సుప్రీంకోర్టు సోమవారం నోటీసులు జారీచేసింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాలె యాదయ్య, టీ ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్‌రెడ్డి, ఎం సంజయ్‌కుమార్‌పై అనర్హత వేటు వేయాలని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సోమవారం జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్‌చంద్రన్‌తో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. అనంతరం ఏడుగురు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీచేసింది. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావుపై అనర్హత వేటు వేయాలని గతంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను, తాజాగా కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌ను కలిపి విచారిస్తామని ధర్మాసనం పేర్కొన్నది. ఈ పిటిషన్లను తెలంగాణ స్పీకర్ తరఫు న్యాయవాది ముకుల్ రోహత్గీకి అందజేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 10వ తేదీకి వాయిదా వేసింది.

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb FRESH CHICKEN Vencobb No.1 Tastiest Chicken | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 66 | 103 | 181 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 125 | 206 |

Conditions Apply

Issued in the interest of consumers

# నిరుద్యోగ సమస్య పరిష్కరించలేకపోయాం



- మా హయాంలో ఆర్థికవృద్ధి జరిగినా నిరుద్యోగం తగ్గలేదు
- ఈ సమస్యను యూపీఏ, ఎన్డీఏ పరిష్కరించలేకపోయాయి
- పార్లమెంటు సాక్షిగా అంగీకరించిన కాంగ్రెస్ నేత రాహుల్
- ఉభయ సభలను కుదిపేసిన కుంభమేళా తొక్కిసలాట > 7
- రాష్ట్రపతిపై వ్యాఖ్యలు.. సోనియాకు సభాహక్కుల నోటీసు

# తాండూరు దవాఖానకు కొడంగల్ పేరు




కొడంగల్ మెడికల్ కళాశాలకు అనుబంధ దవాఖానగా చూపేందుకే?

తాండూరు, ఫిబ్రవరి 3: వికారాబాద్ జిల్లా తాండూరు ప్రభుత్వ దవాఖాన ఉన్నట్టుండి కొడంగల్ ప్రభుత్వ దవాఖానగా మారింది. సోమవారం రాత్రి తాండూరు దవాఖాన బోర్డును కొడంగల్ జనరల్ దవాఖానగా మార్చడంతో నియోజకవర్గ ప్రజలతోపాటు బీఆర్‌ఎస్ నేతలు భగ్గుమన్నారు. ఇది ముమ్మాటికీ సీఎం రేవంత్‌రెడ్డి కుట్రనే అని పేర్కొంటూ దవాఖాన ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా తాండూరు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్‌గౌడ్ మాట్లాడుతూ.. తాండూరువాసులకు > 4వ పేజీలో